క్లుప్తంగా

బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేత


ఎల్‌ఓసీ అందిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి: మండలంలోని సీతారాంపురంకు చెందిన మాజీ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, ప్రస్తుత కాంగ్రెస్ నాయకుడు తోటకూరి రాంబాబుకు వైద్య ఖర్చుల నిమిత్తం శనివారం రూ.7లక్షల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అందించారు. రాంబాబు ఇటీవల హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో కిడ్నీ మార్పిడి చికిత్స జరగడంతో ఎల్‌ఓసీ అందించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డైరెక్టర్ ఐలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

కారేపల్లి: కారేపల్లి మాలమహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో చెన్నూరు, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ వెంకటస్వామి, ఆర్‌కె నాగరాజు మాలమహానాడు నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం అంబేడ్కర్ సెంటర్లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా మండలంలోని పేరుపల్లికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్, విశ్రాంత ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దామల్ల సర్వయ్య మాతృమూర్తి వెంకటమ్మ దశదిన కర్మకు హాజరై నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల స్టేట్ కోకన్వీనర్ పల్లా రాజశేఖర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ లక్ష్మణ్‌రావు, వేణు, ప్రసాద్, కనకయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కిష్టారం హెచ్‌ఎంగా సయ్యద్ సమద్


సయ్యద్ సమద్

సత్తుపల్లి: మండలంలోని కిష్టారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా సయ్యద్ సమద్‌ను నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం ప్రారంభించారు. అదే విధంగా పాఠశాల సెక్రటరీగా ఎండి రియాజుద్దీన్‌ను ఎన్నుకున్నారు.

ఎస్సైకు సన్మానం

ముదిగొండ: ఉత్తమ సేవా పతకం పొందిన ఎస్సై దాములూరి అనంతరాములను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ మురళి శనివారం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరిం‌హారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ మున్సిపల్ చైర్మన్‌కు..

వైరా: వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్‌ను శనివారం మాటూరుపేట కాలనీవాసులు వైరా పట్టణంలోని 4వ వార్డులో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ.. యువత భవిష్యత్‌పై దృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.

పీఎస్‌సీడబ్ల్యూ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శరత్


శరత్

సత్తుపల్లిటౌన్: ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (పీఎస్‌సీడబ్ల్యూ) రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, కొత్తగూడెం రీజియన్ కమిటీ అధ్యక్షుడిగా సత్తుపల్లికి చెందిన అమర్లపూడి శరత్ ఎన్నికయ్యారు. రీజియన్ కమిటీ సభ్యులుగా రమేష్, రవి, ప్రసాద్‌లను ఎన్నుకున్నట్లు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్ల యూనియన్ రాష్ట్ర కోశాధికారి వై.పుల్లయ్య తెలిపారు. ఇల్లెందులో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు.

కల్లూరులో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్


విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎంఈఓ నివేదిత

కల్లూరు: ఖమ్మం జిల్లా నెహ్రూయువ కేంద్రం వారి సహకారంతో పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో కల్లూరులోని మినీ స్టేడియంలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్, బ్యాడ్మింటన్ (షటిల్), 200 మీటర్ల పరుగు పందెం క్రీడలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ పత్తిపాటి నివేదిత, స్టాఫ్ సెక్రటరి మోదుగు వెంకటేశ్వరరావు, పీడీ బీమా చేతుల మీదగా స్పోర్ట్స్ కిట్లు, మెడల్స్, మెమోంటోలు, సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో కోచ్ పీఈటీ పసుపులేటి వీర రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

చివరి భూములకు నీరందేనా ?

- పిచ్చిచెట్లతో నిండిన కాలువలు
- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో అన్నదాతలు


సాగర్ కాలువకింద వేసిన మొక్కజొన్న పంట



అమ్మపేట వద్ద సాగర్ కాలువలో పెరిగిన సర్కార్, పిచ్చిచెట్లు

ముదిగొండ: ఈ వేసవిలో సాగర్‌నీరు సమృద్ధిగా ఉన్నా, సాగర్ కాల్వల్లో చెత్తా, చెదారంతో పాటు పిచ్చి చెట్లు పెరిగాయి. దీంతో సాగర్‌నీరు వదిలిన ప్పటికీ చివరి భూములకు నీరు అందడం లేదు. ఇకనైనా ఎన్నెస్పీ అధికారులు సాగర్ కాలువలు మరమ్మతులు చేయించే విధంగా చర్యలు చేపట్టి, చివరి భూములకు నీరు అందించేలా చూడాలని రైతులు కోరుతున్నారు. అధికశాతం రైతులు బావులు, చెరువులు, సాగర్‌కాలువలకింద వివిధ పంటలను పండిస్తున్నారు.

తప్పని తిప్పలు..

ఈ ఏడాది రబీలో పంటలు తక్కువ మొత్తంలో రైతులు సాగు చేస్తున్నారు. కాల్వను నమ్ముకొని సాగుచేసిన రైతులకు తిప్పలు తప్పడం లేదు. దీంతో భూములు కౌలుకు తీసుకున్న రైతులు ఏం చేయాలో పాలుపోక, దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వేసిన మిరప, పత్తి పంటలు సరిగా పండక నష్టం వాటిల్లిన రైతులు కోకొల్లలున్నారు. మరో పక్క కౌలు ధర చెల్లించాల్సిన పరిస్థితిల్లో ఉన్న రైతులకు అనూకూలమైన పంట మొక్కజొన్న. దానిపై ఆధారపడ్డ రైతులకు సాగర్‌నీరు చివరి పంటకు చేరకపోవడం ఒక కారణమైతే.. వారబంది ఆదిలోనే మొదలు పెట్టడంతో కౌలు రైతులు ఆదోళనలో ఉన్నారు.

మండలంలోని వివరాలిలా..

ముదిగొండ మండలంలోని వరి 6,350 ఎకరాలు, మొక్కజొన్న 7,546 ఎకరాలు, మినుము 52.30 ఎకరాలు, పెసర 549.09 ఎకరాలు, శనగ 7.23 ఎకరాలు, పొద్దుతిరుగుడు(సన్‌ఫ్లవర్)118 ఎకరాలు, నువ్వులు 2.33 ఎకరాలు, వేరుశనగ 59.26ఎకరాలు, చెరకు పంట నాలుగు ఎకరాలు, పామాయిల్ 684 ఎకరాలు, కంది 144ఎకరాలు, మిరప పంట 2,288 ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేపడుతున్నారు.

తిప్పలు పడుతున్నాం..



మొక్కజొన్న నాలుగు ఎకరాల్లో వేశాను, సాగర్‌నీరు కింద ఆధారపడి పంట సాగు చేస్తున్నాను. పెట్టుబడి రూ.లక్షల్లో పెట్టినా ఫలితం దక్కిద్దోలేదోనని గుబులుగా ఉంది. సాగర్ కాలువల్లో పిచ్చి చెట్లు పెరిగి నీరు ముందుకు సాగడం లేదు, మాలాంటి చివరి భూముల రైతులకు నీరందక ఇప్పటికే మొక్కజొన్న వడబడిపోతుంది.

– రేగళ్ల వీరయ్య, రైతు, అమ్మపేట

పంటలను కాపాడాలి..



పత్తి సరిగా పండకపోగా, వేసవిలో వేసిన మొక్కజొన్న కాస్తో కూస్తో పండిద్దామనుకుంటే అన్నీ అనుకూలంగా ఉన్నాయ కున్న సమయంలో సాగర్‌నీరు సక్రమంగా అందక, కాలువలు రిపేరు చేయకపోవడంతో చివరిభూములకు నీరు అందడంలేదు. దీంతో కాల్వలకు మరమ్మతులు చేయించి పంటలను కాపాడాలి.

– బాలెబోయిన వీరబాబు, రైతు, కమలాపురం

చట్టాలపై అవగాహన


సత్తుపల్లిరూరల్: మాట్లాడుతున్న 6వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్

సత్తుపల్లిరూరల్: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని 6వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. వినియోగదారుల చట్టాలు, క్రిమినల్, సివిల్ కేసులపై చట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఊటుకూరి శస్త్రారత్నకుమారి, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డి.సీతారాం, న్యాయవాది విజయ్‌కుమార్, విద్యార్థులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలోని నూతనకల్ ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం తెలంగాణా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డపాటి దాసు మాట్లాడుతూ.. బాలలు, కార్మికులు, వృద్ధులు, విద్యార్థులు, మహిళలు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఉమెన్స్ వింగ్ అధ్యక్షురాలు రుక్మిణి, తెలంగాణ స్టేట్ అధ్యక్షుడు చిన్న యేసు, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ మంగతాయి, కోఆర్డినేటర్ లక్ష్మీ, జిల్లా కన్వీనర్ నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేయాలి


రోడ్డుపై ధర్నా చేస్తున్న మర్లపాడు గ్రామస్తులు

తల్లాడ: మండలంలోని పాత మిట్టపల్లి నుంచి రామానుజవరం వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణానికి లారీలు, టిప్పర్లు తిరగడంతో పలుచోట్ల రోడ్డు దెబ్బతినడంతో పాటు గుంతలు ఏర్పడ్డాయని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయాన్ని అధికారులకు, కాంట్రాక్టర్‌కు తెలిపినా పట్టించుకోలేదన్నారు. దీంతో శనివారం మిట్టపల్లికి చెందిన అంబేడ్కర్ యూత్.. టిప్పర్లను రోడ్డుపై నిలిపివేసి ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న కాంట్రాక్టర్ ఒకరోజు సమయమివ్వమని రోడ్డును బాగు చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.

మర్లపాడు గ్రామస్తుల ధర్నా..

వేంసూరు: మండలంలోని మర్లపాడు జిల్లా ఉన్నత పాఠశాల నుంచి రింగ్ సెంటర్ వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు శనివారం రోడ్డుపై ధర్నా నిర్వహించారు. రహదారి గుంతలమయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారుతుందని.. పెండింగ్‌లో ఉన్న కిలో మీటర రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.

కుటుంబాలకు భరోసా అభినందనీయం


బీమా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యేలు రాగమయి, ఆదినారాయణ

సత్తుపల్లిటౌన్: కుటుంబాలకు ఆర్థికంగా భరోసా నివ్వడం అభినందనీయమని సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, జారే ఆదినారాయణ అన్నారు. సత్తుపల్లికి చెందిన ఉపాధ్యాయుడు దాసరి ఫణికుమార్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడికి టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ ఉండడంతో.. ఆయనకు రూ.6లక్షల భీమా చెక్కు మంజూరు కాగా ఆ చెక్కును ఎమ్మెల్యేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి, రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, చెరుకు శ్రీనివాస్, భద్రాద్రి జిల్లా కార్యదర్శి రమేష్, పారుపల్లి నాగేశ్వరరావు, ఉమామహేశ్వర్‌రెడ్డి, రాజేష్, మురళీమోహన్, రమేష్ పాల్గొన్నారు.

వాసవీ మాతకు విశేష పూజలు..

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలో వాసవిక్లబ్ గ్రేటర్ ఆధ్వర్యాన సామూహిక కుంకుమ పూజలు, వాసవీమాతకు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షులు ఎస్.శివనాద్‌ప్రభు, కోళ్ల ప్రసాద్, అడపా రవికుమార్, కొత్తూరు రాజా, కోరుకొండ వెంకటేశ్వరరావు, కొత్తూరు ఉమామహేశ్వరరావు, వనమా నరేష్, గుడిమెట్ల రామకృష్ణ, వనమా శ్రీనివాసరావు, పసుమర్తి గోపాలరావు, అడపా చక్రధర్, సతీష్, రాఘవులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరుడి కల్యాణం

వేంసూరు: మండలంలోని రాయుడుపాలెంలో కొండపై కొలువుదీరిన శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచరణ నడుమ కల్యాణ వేడుకలు నిర్వహించగా.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలు

కొణిజర్ల: పాఠశాలలో జరిగిన ప్రమాదంలో ఓ ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని పెద్దమునగాల జెడ్పీహెచ్‌ఎస్ గణిత ఉపాధ్యాయుడు ఎస్.అనిల్‌కుమార్ గత నెల 30న పాఠశాలలో వాటర్‌ట్యాంకు శుభ్రం చేయించే క్రమాన పైకి ఎక్కారు. ఆతర్వాత దిగుతుండగా ప్రమాదవశాత్తు జారి పడడంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించగా ఎడమ తుంటి ఎముక విరిగిందని వైద్యులు నిర్ధారించారు. దీంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించగా చికిత్స కొనసాగుతోందని హెచ్‌ఎం బి.కృష్ణయ్య తెలిపారు.

వేతనాలు చెల్లించాలి

మధిర: మధిర మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉపాధిహామీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని కోరుతూ.. ఎంపీడీఓ వెంకటేశ్వర్లుకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈజీఎస్ ఉద్యోగుల అసోసియేషన్ ఖమ్మం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ కుమార్ మాట్లాడారు. మూడు నెలలకుగా సిబ్బంది ఇబ్బంది పడుతున్నారన్నారు. ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ జానకిరామిరెడ్డి, విజయ్ కుమార్, అనీల్ కుమార్, వాణి, శాంతయ్య, సుజాత, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా గురుకులంలో శిక్షణా తరగతులు

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో గల తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా గురుకుల కళాశాలలో శనివారం నాంది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉద్యోగావకాశాలపై శిక్షణ నిర్వహించారు. నాంది ఫౌండేషన్ సభ్యులు ధామస్, శ్యామ్‌లు బాలికలకు కమ్యునికేషన్ స్కిల్స్, ఎంప్లాఎబిలిటీ స్కిల్స్‌పై అవగాహన కల్పించారు. సీజీసీ కోఆర్డినేటర్ రజిని, సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రజిత, వైస్ ప్రిన్సిపాల్ నవ్య, కోఆర్డినేటర్లు ఐశ్వర్య, రాజేశ్వరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులను పూర్తిచేయాలి

వైరా: వైరా మున్సిపాలిటీలోని అసంపూర్తిగా నిలిచిన పనులను పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు తెలిపారు. శనివారం వైరా బోడేపూడి భవన్‌లో నిర్వహించిన సీపీఎం వైరా పట్టణ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. వైరా మున్సిపాలిటీ పాలకవర్గం పదవీ కాలం ముగిసినందున అసంపూర్తిగా నిలిచిన పనుల బాధ్యతను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ తీసుకొని పూర్తియాలన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో రూ.30కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు మధ్యలో నిలవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బొంతు సమత అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వెంకటేశ్వరరావు, రజిత, సాంబశివరావు, రామారావు, సుధాకర్, బత్తిరన్న, మోహన్‌రావు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య


మాట్లాడుతున్న డాక్టర్ శీలం ఇందిర

మధిర: ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య ఉంటుందని మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అరుణ అన్నారు. కళాశాల అధ్యాపకులు 2025–26 విద్యా సంవత్సర ప్రవేశాలకై సిరిపురం, ఎర్రుపాలెం, బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రచారం నిర్వహించారు. మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనేక సౌకర్యాలు ఉన్నాయని విద్యార్థులకు వివరించారు. అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యం ఉందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శీలం ఇందిర, డాక్టర్ సుజాత, అఫ్రోజ్, అనిత, జ్యోతి, వెంకటలక్ష్మి, మాధురి, శ్రీనివాసరావు, సురేష్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి


విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న ఎంపీడీఓ

ఏన్కూరు: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపీడీఓ సకినాల రమేష్ కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు శనివారం అల్పాహారం అందించారు. కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ వెంకటలక్ష్మి, హెచ్‌ఎం సైదయ్య, రాఘవావు, శ్రీధర్, కస్తూరి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

మధిర: ప్రతి విద్యార్థి, ఉద్యోగి ప్రస్తుత పరిస్థితుల్లో కంప్యూటర్ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ అన్నారు. ఆల్ఫా కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సెంటర్‌లో వివిధ కోర్సుల్లో శిక్షణ పొంది ఉత్తీర్ణత సాధించిన వారికి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ అధినేత అంజన్ బాబుతో పాటుగా ఆయన పాల్గొని మాట్లాడారు. గ్లోబలైజేషన్‌లో కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో పోలిశెట్టి నాగరాజు, టైటస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ముదిగొండ: ముదిగొండ, మిట్టగూడెంలోని ప్రాథమిక పాఠశాలలు, ఏపీల్ స్కూల్ పాఠశాలలో బేటి బచావో.. బేటి పడావో దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా సాధికారిత కేంద్రం జిల్లా సమన్వయకర్త సమ్రీన్ పాల్గొని మాట్లాడారు. ఎంఈఓ రమణయ్య, హెచ్‌ఎం నాగేశ్వరరావు, జహీర్, ఏపీల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివకృష్ణలు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి


ఎంపీడీఓ రోజారాణికి వినతిపత్రం ఇస్తున్న భారతీయ కిసాన్ సంఘం నాయకులు

కొణిజర్ల: మండలంలోని తనికెల్లలో నరసింహుల చెరువు నుంచి చివరి ఆయకట్టు రైతు కవిడ వీరభద్రం పొలం వరకు వెళ్లే డొంక దారిని బాగు చేయించాలని భారతీయ కిసాన్ సంఘం ఖమ్మం జోన్ కార్యదర్శి రామారావు, మండల అధ్యక్షుడు సత్యనారాయణ తెలి పారు. ఈ మేరకు శనివారం ఎంపీడీఓ రోజారాణికి వినతిపత్రం ఇచ్చారు. తక్షణమే డొంకను పరిశీలించి మరమ్మతులు చేయించాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు శ్రీనివాసరావు, రాములు, కృష్ణయ్య, శ్రీను, రెడ్డి, రామారావు, రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఏఈ శరత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లిటౌన్ ఒకటో ఫీడర్‌లో ఫీడర్ మెయింటినెన్స్ నిమిత్తం జలగంనగర్, వేంసూరురోడ్, ఎన్టీఆర్‌నగర్, కృషి బైపాస్‌రోడ్, విద్యానగర్‌రోడ్, వాణి విద్యాలయం, మిస్ట్ కళాశాల ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలన్నారు.

ఫ్రీజర్‌బాక్స్ వితరణ

ఏన్కూరు: మండలంలోని గార్లఒడ్డు పంచాయతీకి కూరాకుల రమేష్ ఫ్రీజర్ బాక్సును సోమవారం వితరణ చేశారు. తల్లీదండ్రులు లక్ష్మయ్య, శేషమ్మ జ్ఞాపకార్థం రూ.60 వేల విలువ చేసే ఫ్రీజర్ బాక్స్‌ను సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరావు చేతుల మీదుగా పంచాయతీకి అందిచారు. కార్యక్రమంలో గ్రామస్తులు భూక్య లాలు నాయక్, నరేష్, వరశంకరప్రసాద్, మజీద్‌ఖాన్, జయరాం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు అనుకూలంగా కేంద్ర బడ్జెట్


రాస్తారోకో చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

వైరా: కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్లకు అనుకూలంగా ఉంది తప్ప బడుగు బలహీన వర్గాల అనుకూల బడ్జెట్ కాదని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు విమర్శించారు. శనివారం వైరా బస్టాండ్ సెంటర్‌లో రైతు సంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మల్లెంపాటి రామారావు, చలపతిరావు, సమత, నరసింహారావు, సీఐటీయూ నాయకులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నిరసన..

తల్లాడ: కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో తల్లాడలో నిరసన వ్యక్తం చేసి, బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యాదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, సీపీఎం తల్లాడ మండల కార్యదర్శి రామలింగేశ్వరరావు, ఎన్.మోహన్‌రావు, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, హరి, ఎండి.జాన్ పాషా, నగేష్, రవి పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి


సత్తుపల్లి: మాట్లాడుతున్న గాదె చెన్నారావు

సత్తుపల్లి/కల్లూరు/తల్లాడ/వేంసూరు/పెనుబల్లి: ఎమ్మెల్యే మట్టా రాగమాయి దంపతులపై మాజీ ఎమ్మెల్సీ వెంకటవీరయ్య, బీఆర్‌ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం వారు మాట్లాడుతూ ఎవరి హయాంలో అవినీతి జరిగిందో చర్చించేందుకు అంబేద్కర్ విగ్రహం వద్ద రావాలని పేర్కొన్నారు. డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, చల్లగుళ్ల నర్సింహారావు, తోట సుజలరాణి, ఎం.డీ.కమల్‌పాషా, దూదిపాల రాంబాబు, కంటే నాగలక్ష్మి, పద్మజ్యోతిరెడ్డి, ఎం.డీ.గఫార్‌ఖాన్, నాగుల్ మీరా, సరోజిని, సందీప్‌గౌడ్, విజయసారధిరెడ్డి పాల్గొన్నారు. అలాగే, కల్లూరులో మార్కెట్ చైర్మన్ భాగం నీరజాదేవి మాట్లాడుతూ సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన ఎమ్మెల్యే దంపతులను విమర్శించడం మానుకోవాలని సూచించారు. నాయకులు పసుమర్తి చందర్‌రావు, లక్కినేని కృష్ణ, పెద్దబోయిన శ్రీను, ఏనుగు సత్యంబాబు, ఎస్.కే.యాకూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు. తల్లాడలో జరిగిన సమావేశంలో కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, నాయకులు రాయల రాము, కటికి కిరణ్‌కుమార్, రవీంద్ర, షేక్ జమాల్, వేంసూరులో మండలం మర్లపాడులో కాంగ్రెస్ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి, కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, మల్లెల నర్సింహారావు మాట్లాడారు. పెనుబల్లిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అన్నిరంగాల్లో అభివృద్ధికి పాడుపడుతున్న ఎమ్మెల్యే రాగమయి దంపతులపై తప్పుడు విమర్శలు మానుకోకపోతే కాంగ్రెస్ కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నాయకులు శ్రీనివాసరెడ్డి, బాబురావు, కాంతయ్య, చిన్నస్వామి పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన మధిర మార్కెట్ చైర్మన్


భట్టి విక్రమార్కని కలిసిన ఏఎంసీ చైర్మన్ నర్సింహారావు, నాయకులు

ఎర్రుపాలెం: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నూతనంగా నియామకమైన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డితో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తొలిసారిగా ఎర్రుపాలెం మండలానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవితో పాటు ముగ్గురు డైరెక్టర్లు, 8మంది ఆత్మ కమిటీ డైరెక్టర్లను నామినేట్ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ రామకృష్ణ, నాయకులు పూర్ణచంద్రారెడ్డి, లక్ష్మణరావు, ఇస్మాయిల్, కృష్ణారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలి

వైరారూరల్: రైతులు ఆరుగాలం శ్రమించి ఖరీఫ్‌లో సాగు చేసి పంట దిగుబడులు చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మండలంలోని సిరిపురం, విప్పలమడక గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ఆయన మాట్లాడారు. శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, శరబంధి, అర్జున్‌రావు, భద్రయ్య, పుల్లారావు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

మధిర: మధిర పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించారు. దేవాదాయ శాఖ ఖమ్మం విభాగం పరిశీలకుడు వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో స్వామివారి హుండీ లెక్కించగా రూ.55,785 ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి సీహెచ్ రామకోటేశ్వరరావు, ఆలయ అర్చకులు హరి రవిశాస్త్రి, భక్తులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పెనుబల్లి: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని లంకపల్లిలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు గుడిమెట్ల బాబు, షేక్ చిన్నరజి, ఎస్‌కె మస్తాన్, జి. వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, వెంకట్రామిరెడ్డి, తడికమల్ల, శేషగిరి, ఆనందరావు, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

కూలీలను ఆదుకోవాలి

బోనకల్: ట్రాక్టర్ పల్టీకొట్టి ప్రమాదానికి గురైన వ్యవసాయ కూలీలను ప్రభుత్వమే ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పగిడిపల్లి ఏసు, తాటి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తహసీల్దార్ పున్నం చందర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా 15మంది తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి సంతాప తెలిపారు. వ్య.కా.స నాయకులు ఆనందరావు, పవన్, వెంకటేశ్వర్లు, బాస్కర్‌రావు, జయరాజు తదితరులు ఉన్నారు.